RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైద్రాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

సంపుటి : 13 | సంచిక :238 | గురువారం 05-02-2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మీనారాయణ, | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్

# పార్టీకి ఎదురు లేదు



మహిళా శక్తి ఎదుట ఎవరూ నిలువలేరు

గతంలో ఒక్క కొత్త రేషన్ కార్డయినా ఇచ్చారా?

తమ ప్రభుత్వం లక్షలాది మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు

బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ నిప్పులు

భార్యాభర్తల ఫోన్లు ఎవరైనా వింటారా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నల్గొండ,

**తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురు లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళా శక్తి ఎదుట ఎవరూ నిలువలేరన్నారు. అన్ని వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నాడు మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. గతంలో ఒక్క కొత్త రేషన్ కార్డయినా ఇచ్చారా? అంటూ గత ప్రభుత్వాన్ని రేవంత్ ప్రశ్నించారు.**

తమ ప్రభుత్వం లక్షలాది మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. 3.15 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పారు సీఎం రేవంత్ రెడ్డి. 50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే వరికి రూ. 500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. రైతులకు రూ. 21వేల కోట్ల మేర రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఆడబిడ్డలంతా కాంగ్రెస్‌కు ఓటు వేస్తే.. ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీలకు డిపాజిట్లు సైతం రావన్నారు. తమ ప్రభుత్వం చేసిన పనులు చూసి ఓటు వేయాలని కోరుతున్నామని విజ్ఞప్తి చేశారు. రెండేళ్లలో పేదలు, గిరిజనుల సంక్షేమం కోసం ఎంతో చేశామని చెప్పుకొచ్చారు.

గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ నిప్పులు చెరిగారు. ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు కానీ.. పేదలను పట్టించుకోలేదంటూ బీఆర్ఎస్ నేతల వైఖరిని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ ఎండగట్టారు. నియోజకవర్గానికి 3,500 చొప్పున.. రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. బీఆర్ఎస్ హయాంలో ఎస్ఎల్‌బీసీని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు రేవంత్ రెడ్డి. కానీ తాము ఈ ఎస్ఎల్‌బీసీ పనులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మామ, అల్లుడు, బామ్మర్ది కలిసి నల్గొండ జిల్లాపై విషం చిమ్మారంటూ బీఆర్ఎస్ అగ్రనేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. గంజికి గతిలేనోళ్లు కూడా బెంజి కార్లు కొన్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వెనక్కి తగ్గిన మంత్రి పొన్నం బావమరిది..

జనగామ మునిసిపల్ రాజకీయం ఒక్కసారిగా మలుపు తిరిగింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బావమరిది పెద్ది నవీన్ కుమార్ గౌడ్ పోటీ నుంచి తప్పుకున్నారు.



2

## బంగారు ఆభరణాలపై 'విలువ' పరిమితి రద్దు

ఏడాదికి పైగా విదేశాలలో నివసిస్తూ భారత్ కు వచ్చే భారతీయులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. దశాబ్ద కాలం నాటి పాత నిబంధనలను మారుస్తూ 'బ్యాగేజీ నిబంధనలు-2026'ను అమల్లోకి తెచ్చింది.



2

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరపున పవన్ కల్యాణ్ ప్రచారం



2

## ఎమ్మెల్యే సంజయ్ అనర్హత పిటిషన్‌ను

# కొట్టేసిన స్పీకర్

### సరైన ఆధారాలు లేవని పేర్కొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్

### సంజయ్‌పై బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి పిటిషన్



ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో ఈరోజు కీలక పరిణామం చోటుచేసుకుంది. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కు భారీ ఊరట లభించింది. ఆయనపై బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కొట్టేశారు. సంజయ పార్టీ మా రారనేందుకు సరైన ఆధారాలు లేవని స్పీకర్ పేర్కొన్నారు. ఈ తీర్పుతో ఇప్ప టి వరకు 8 మంది ఎమ్మెల్యేలకు ఊరట లభించింది. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారారని, అధికార కాంగ్రెస్ లో చేరారని బీఆర్ ఎస్ నేతలు ఆరో పిస్తున్న విషయం తెలిసిందే. ఆ పదిమంది ఎమ్మెల్యేలపై అన ర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పట్టుబడుతో ంది. దీనిపై గతంలోనే స్పీకర్ కు ఫిర్యాదు చేస్తూ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన స్పీకర్.. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ చేసిన ఆరోపణలను

2



## ఫోన్ ట్యాపింగ్ నిందితుడు ప్రణీత్ రావు పదోన్నతి రద్దు

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది.

## స్పీకర్ తీరు రాజ్యాంగానికే

# గొడ్డలిపెట్టు: కేటీఆర్

- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై పిటిషన్ల కొట్టివేత రాజ్యాంగ విరుద్ధం
- రేవంత్ ఆదేశాలతోనే స్పీకర్ నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపణ
- వీడియో సాక్ష్యాలున్నా ఆధారాలు లేవనడం హాస్యాస్పదమంటూ ట్వీట్

తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీసు కుంటున్న నిర్ణయాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను వరుసగా కొట్టివేయడం రాజ్యాంగానికి గొడ్డలిపెట్టు అని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకే స్పీకర్ నడుచు కుంటున్నారని, రాజ్యాంగబద్ధంగా వ్యవహరిం చడం లేదని విమర్శించారు.




వార్త 2లో




2

## ఇంతకు మించిన ఆధారాలు ఇంకేముంటాయి స్పీకర్ గారు

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

## మోహన్ బాబు, మంచు విష్ణులపై కిడ్నాప్ కేసు నమోదు

బాధితుల ఫిర్యాదు మేరకు మోహన్ బాబు, మంచు విష్ణులపై కేసు నమోదు ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబు, కుమారుడు వి ష్ణులపై కిడ్నాప్ కేసు నమోదయింది.



2

## పవన్ ఆంధ్రాలో రాజకీయాలు

# చేసుకోవాలి..

ఇక్కడ ఆయన మాట విని ఓటేసే వారు లేరు: మహేశ్ గౌడ్

బీజేపీ తరపున పవన్ ప్రచారం చేస్తారంటూ వార్తలు

పవన్ తెలంగాణ వ్యతిరేకి అని ఆరోపించిన మహేశ్ గౌడ్

2



హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

# ఫోన్ ట్యాపింగ్ నిందితుడు ప్రణీత్ రావు పదోన్నతి రద్దు

## డీఎస్పీ హోదా నుంచి ఇన్ స్పెక్టర్ స్థాయికి తగ్గించిన ప్రభుత్వం

## సర్వీస్ రూల్స్‌ను ఉల్లంఘించారంటూ డీజీపీ నివేదిక

## చర్యలకు సిఫారసు చేసిన డీజీపీ.. హోంశాఖ ఉత్తర్వులు

హైదరాబాద్, హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. అక్రమంగా ట్యాపింగ్ కు పాల్పడ్డారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు డీఎస్పీ దుగ్యాల ప్రణీత్ రావుపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయనకు కల్పించిన యాక్సిలరేటెడ్ ప్రమోషన్, తద్వారా ఆయన పొందిన డీఎస్పీ హోదాను రద్దు చేసింది. ఇకపై ఆయన ఇన్ స్పెక్టర్ గానే కొనసాగుతారంటూ హోంశాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సి.వి.ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించిన క్రిమినల్ కేసులో ప్రణీత్ ప్రస్తుతం జైలులో ఉన్న విషయం తెలిసిందే.



### అసలేం జరిగిందంటే..

ప్రణీత్‌రావు ఎస్సై హోదాలో 2016 అక్టోబరు 24న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ)కు బదిలీ అయ్యారు. 2023 డిసెంబరు 13 వరకు అక్కడే, అదే హోదాలో పనిచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయనకు యాక్సిలరేటెడ్ ప్రమోషన్ విధానంలో డీఎస్పీగా పదోన్నతి కల్పించింది. ఆయన నేతృత్వంలో ఎస్ఐబీలో స్పెషల్ ఆపరేషన్స్ టార్గెట్(ఎస్ఓటీ) ను ఏర్పాటు చేసింది.

### వివాదం ఏంటి..

ప్రణీత్ రావు 2007 బ్యాచ్ ఎస్సై.. ఈ బ్యాచ్ లో దాదాపు 300 మంది ఎస్సైలు ఉండగా.. ఒక్క ప్రణీత్ రావుకు మాత్రమే ప్రభుత్వం డీఎస్పీగా పదోన్నతి కల్పిం చింది. అదీ యాక్సిలరేటెడ్ ప్రమోషన్ విధానంలో కావడం వివాదాస్పదమైంది. సాధారణంగా తీవ్రవాద, ఉగ్రవాద కార్యకలాపాల అణచివేతలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు ఈ విధానంలో ప్రమోషన్ ఇస్తుంటారు. ప్రణీత్ రావు అలాంటి కార్యకలాపాల్లో పాల్గొనకపోయినా డీఎస్పీ హోదా కట్టబెట్టడంపై అప్పట్లోనే విమర్శలు వచ్చాయి.

### కేసు ఎందుకు..?

డీఎస్పీగా పదోన్నతి పొందిన ప్రణీత్ రావు ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేశారని, ప్రతిపక్ష నేతలు సహా పలువురు సెలబ్రిటీల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేసి ప్రభుత్వ పెద్దలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించారని ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా.. 2023 శాసనసభ ఎన్నికల ఫలితాలు వెలువడిన మరుసటి రోజు ఎస్ వోటీ లాగర్‌రూంలోని ల్యాప్ టాప్ లు, కం ప్యూటర్లలోని 42 హార్డ్‌డిస్క్‌లు, అందులోని డేటాను ధ్వంసం చేయడంలో ప్రణీత్‌రావు కీలకపాత్ర పోషించినట్లు సిట్ దర్యాప్తులో వెల్లడైంది. ఈ వ్యవహారంపై స్పందించిన ప్రభుత్వం.. ప్రణీత్ రావును 2024 మార్చి 2న సస్పెండ్ చేసింది. మార్చి 10న ఆయనపై

# వెనక్కి తగ్గిన మంత్రి పొన్నం బావమరిది..

జనగామ బరి నుంచి నవీన్ గౌడ్ అవుట్!

రెబల్ అభ్యర్థిగా వేసిన నామినేషన్ ఉపసంహరణ

బుజ్జగించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలకే ప్రాధాన్యం

ఊపిరి పీల్చుకున్న కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్, హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి

జనగామ మునిసిపల్ రాజకీయం ఒక్కసారిగా మలుపు తిరిగింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బావమరిది పెద్ది నవీన్ కుమార్ గౌడ్ పోటీ నుంచి తప్పుకున్నారు. 6వ వార్డు నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డ ఆయన రెబల్‌గా నామినేషన్ వేసి కలకలం రేపారు. అయితే, పార్టీ అధిష్ఠానం జోక్యంతో మంగళవారం తన నామినేషన్ ను వెనక్కి తీసుకున్నారు. నవీన్‌గౌడ్ తిరుగుబాటు అంశం టీపీసీసీ దృష్టికి వెళ్లడంతో ఆయనను బుజ్జగించే బాధ్యతను హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి అప్పగించింది. వెంటనే రంగంలోకి దిగిన నాయిని జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నివాసంలో నవీన్‌గౌడ్‌తో చర్చలు జరిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మామ పెద్ది వెంకటనారాయణగౌడ్‌తో కూడా ఫోన్లో మాట్లాడి పార్టీ ప్రయోజనాల దృష్ట్యా సహకరించాలని కోరారు. చర్చల అనంతరం నవీన్‌గౌడ్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తండ్రి వెంకటనారాయణగౌడ్ మాట్లాడుతూ.. పార్టీలో తిరుగుబాటు అభ్యర్థులు ఉండకూడదన్న సీఎం రేవంత్ రెడ్డి సూచనను గౌరవించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. మంత్రి బావమరిది పోటీ నుంచి తప్పుకోవడంతో కాంగ్రెస్ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నాయి. ఫిబ్రవరి 11న జరగనున్న మునిసిపల్ ఎన్నికల కోసం నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగియడంతో, నేడు తుది అభ్యర్థుల జాబితాను అధికారులు విడుదల చేయనున్నారు.

# విదేశీ ప్రయాణికులకు గుడ్ న్యూస్

బంగారం తెచ్చే రూల్స్ మార్చిన కేంద్రం

బంగారు ఆభరణాలపై 'విలువ' పరిమితి రద్దు

మహిళలకు 40 గ్రాములు, పురుషులకు 20 గ్రాములు

డ్యూటీ ఫ్రీ ఐటమ్స్ లిమిట్ రూ. 75,000కు పెంపు

పిల్లలకు కూడా 40 గ్రాముల వరకు వెసులుబాటు

హైదరాబాద్, హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి

ఏడాదికి పైగా విదేశాలలో నివసిస్తూ భారత్ కు వచ్చే భారతీయులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. దశాబ్ద కాలం నాటి పాత నిబంధనలను మారుస్తూ 'బ్యాగేజీ నిబంధనలు–2026'ను అమల్లోకి తెచ్చింది. ఫిబ్రవరి 2వ తేదీ అర్ధరాత్రి నుంచి ఈ కొత్త రూల్స్ వర్తిస్తాయని కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డుస్పష్టం చేసింది. ఇప్పటివరకు విదేశాల నుంచి వచ్చే మహిళలు 40 గ్రాములు, పురుషులు 20 గ్రాముల వరకు బంగారాన్ని తెచ్చుకునే వీలున్నా.. వాటి విలువపై (వరుసగా రూ. లక్ష, రూ. 50 వేలు) పరిమితి ఉండేది. ప్రస్తుతం బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో ఈ విలువ పరిమితిని కేంద్రం పూర్తిగా తొలగించింది. అంటే, నిర్ణీత బరువు లోపు ఎంత విలువైన ఆభరణాలు తెచ్చినా కస్టమ్స్ సుంకం చెల్లించాల్సిన అవసరం లేదు.

**మహిళలు: 40 గ్రాముల వరకు ఆభరణాలు (విలువతో సంబంధం లేదు).**

పురుషులు: 20 గ్రాముల వరకు ఆభరణాలు (విలువతో సంబంధం లేదు).
పిల్లలు (15 ఏళ్ల లోపు): 40 గ్రాముల వరకు ఆభరణాలు సుంకం లేకుండా తేవచ్చుఈ వెసులుబాటు కేవలం ఆభరణాలకు మాత్రమే. బంగారు బిస్కెట్లు లేదా కడ్డీలు తెస్తే నిబంధనల ప్రకారం సుంకం చెల్లించాల్సిందే. కేవలం బంగారమే కాదు, ఇతర వస్తువుల విషయంలోనూ పరిమితులను పెంచారు. డ్యూటీ ఫ్రీ అలవెన్స్: సాధారణ వస్తువుల పరిమితిని రూ. 50,000 నుంచి రూ. 75,000కు పెంచారు. ల్యాప్‌టాప్/నోట్‌ప్యాడ్: 18 ఏళ్లు దాటిన ప్రయాణికులు అదనంగా ఒక కొత్త ల్యాప్‌టాప్‌ను సుంకం లేకుండా తీసుకురావచ్చు. మద్యం & సిగరెట్లు: 2 లీటర్ల మద్యం, 100 సిగరెట్ల వరకు మినహాయింపు యథాతథంగా కొనసాగుతుంది. ఈ కొత్త నిబంధనల వల్ల ఎయిర్‌పోర్టుల్లో కస్టమ్స్ అధికారులతో ప్రయాణికులకు జరిగే వాగ్వివాదాలు తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరపున పవన్ కల్యాణ్ ప్రచారం

పవన్ కల్యాణ్ ను కలిసిన కిషన్ రెడ్డి, రాంచందర్ రావు

బీజేపీకి పవన్ మద్దతు ప్రకటించారన్న రాంచందర్ రావు

బీజేపీ తరపున ప్రచారం చేయడానికి అంగీకరించారని వెల్లడి

హైదరాబాద్, హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల హడావుడి జోరందుకుంది. అన్ని పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వీలైనన్ని ఎక్కువ స్థానాలను గెలుచుకునే లక్ష్యంతో వ్యూహాలకు పదును పెడుతు న్నాయి. ఈ తరుణంలో బీజేపీ కీలక ప్రకటన చేసింది. బీజేపీకి జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మద్దతు ప్రకటించారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు ప్రకటించారు. పవన్ కల్యాణ్ తో తాను, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమావేశమయినట్టు రాంచందర్ రావు ఎక్స్ వేదికగా తెలిపారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలతో పాటు పలు కీలక అంశాలపై తమ మధ్య చర్చ జరిగిందని వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి పవన్ పూర్తి మద్దతు ప్రకటించారని... బీజేపీ తరపున ప్రచారం చేయడానికి అంగీకరించారని పేర్కొన్నారు. పవన్ మద్దతు తెలంగాణ బీజేపీకి తిరుగులేని బలాన్ని, వేగాన్ని ఇస్తుందని అన్నారు.

# మోహన్ బాబు, మంచు విష్ణులపై కిడ్నాప్ కేసు నమోదు

ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి అక్బర్, ఎస్వీయూ విద్యార్థి నేత వినోద్ కిడ్నాప్
కిడ్నాపర్లను గంటన్నరలో పట్టుకున్న పోలీసులు
బాధితుల ఫిర్యాదు మేరకు మోహన్ బాబు, మంచు విష్ణులపై కేసు నమోదు

ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబు, ఆయన కుమారుడు మంచు విష్ణులపై కిడ్నాప్ కేసు నమోదయింది. వివరాల్లోకి వెళితే... తిరుపతి సమీపంలోని చంద్రగిరి పరిధిలో ఉన్న మోహన్ బాబు యూనివర్శిటీలో ఫీజుల దోపిడీ, అక్రమాలు జరుగుతున్నాయంటూ... కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపేందుకు వెళుతున్న ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి అక్బర్, ఎస్వీయూ విద్యార్థి నేత వినోద్ లను తిరుచానూరు సమీపంలో కిడ్నాప్ చేశారు. దాదాపు 30 మంది వ్యక్తులు వీరిని ఓ వాహనంలోకి ఎక్కించుకుని తీసుకెళ్లారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. కిడ్నాప్ విషయం తెలుసుకున్న సీపీఎం నేత కందారపు మురళి జిల్లా ఎస్పీకి సమాచారం అందించారు. ఎస్పీ ఆదేశాల మేరకు వెంటనే రంగంలోకి దిగిన సీఐ సునీల్ కుమార్ నేతృత్వంలోని మూడు బృందాలు... కిడ్నాపర్లను వెంబడించారు. గంటన్నరలోనే వారిని పట్టుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి, వాహనాలను సీజ్ చేశారు. నిందితులను పీఎస్ కి తీసుకెళ్లి కేసు నమోదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు... యూనివర్శిటీ పీఆర్వో సతీశ్ ను ఏ1గా, మోహన్ బాబును ఏ2గా, మంచు విష్ణును ఏ3గా చేర్చారు.

# స్పీకర్ తీరు రాజ్యాంగానికే గొడ్డలిపెట్టు: కేటీఆర్

ఫిరాయింపు ఎమ్మెల్యేలపై పిటిషన్ల కొట్టివేత రాజ్యాంగ విరుద్ధమన్న కేటీఆర్

సీఎం రేవంత్ ఆదేశాలతోనే స్పీకర్ నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపణ

వీడియో సాక్ష్యాలున్నా ఆధారాలు లేవనడం హాస్యాస్పదమంటూ ట్వీట్

హైదరాబాద్, హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి

తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీసు కుంటున్న నిర్ణయాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను వరుసగా కొట్టివేయడం రాజ్యాంగానికి గొడ్డలిపెట్టు అని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకే స్పీకర్ నడుచుకుంటున్నారని, రాజ్యాంగబద్ధంగా వ్యవహరిం చడం లేదని విమర్శించారు. సోషల్ మీడియాలో స్పందిస్తూ, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌పై అనర్హత పిటిషన్‌ను స్పీకర్ కొట్టివేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సంజయ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఫోటోలు, వీడియోలు కళ్లముందు కనిపిస్తున్నా, ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను తిరస్కరించడం అర్థరహితమని అన్నారు. ఈ చర్య ద్వారా స్పీకర్ తన పదవికే అవమానం తెస్తున్నారని, అటు సుప్రీంకోర్టు తీర్పును, ఇటు ప్రజాతీర్పును కాలరాస్తు న్నారని మండిపడ్డారు. జగిత్యాలలో మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డే ఆ ఫిరాయింపు ఎమ్మెల్యేను విమర్శిస్తున్న తరుణంలో స్పీకర్ ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి ఉప ఎన్నికలంటే భయం పట్టుకుందని, అందుకే ఈ నాటకా లాడుతోందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయంతో కాంగ్రెస్ ఇంకా కోలుకోలేదని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజాగ్రహం చూసి రేవంత్ సర్కారు వణికిపోతోందని అన్నారు. ఈ మొత్తం పార్టీ ఫిరాయింపుల వ్యవహారా నికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సూత్రధారి అని కేటీఆర్ ఆరోపించారు. ఆయన ఢిల్లీకి పంపే మూటలకు ఆశపడి రాహుల్ గాంధీ మౌనం వహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇకపై రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు రాహుల్ గాంధీకి లేదని స్పష్టం చేశారు. పట్టపగలే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారినా ఒక్కరిపైనా చర్యలు తీసుకోకపోవడం వికృత రాజకీయ క్రీడ అని, ఈ చర్యలకు ప్రజాక్షేత్రంలోనే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని కేటీఆర్ హెచ్చరించారు.

# పవన్ ఆంధ్రాలో రాజకీయాలు చేసుకోవాలి..

ఇక్కడ ఆయన మాట విని ఓటేసే వారు లేరు: మహేశ్ గౌడ్

బీజేపీ తరపున పవన్ ప్రచారం చేస్తారంటూ వార్తలు

పవన్ తెలంగాణ వ్యతిరేకి అని ఆరోపించిన మహేశ్ గౌడ్

పవన్‌ను బీజేపీ నేతలు 'భిక్షాం దేహీ' అని అడిగారంటూ ఎద్దేవా

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పవన్ ఒక ఆంధ్ర నాయకుడని, ఆయన తెలంగాణ వ్యతిరేకి అని ఘాటుగా వ్యాఖ్యానించారు. పవన్ తన రాజకీయాలను ఆంధ్రాలోనే చేసుకోవాలని, తెలంగాణలో ఆయన ప్రచారం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా పవన్ కల్యాణ్ ప్రచారం చేస్తారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో మహేశ్ గౌడ్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. "బీజేపీ నేతలు పవన్ కల్యాణ్‌ను భిక్షాం దేహీ అని అడిగారు" అని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారని, అలాంటి వ్యక్తి మాటలు విని ఇక్కడి ప్రజలు ఓట్లు వేయరని అన్నారు. ఆయన మాటలను ఎవరూ విశ్వసించరని, ఆయన ప్రభావం తెలంగాణ రాజకీయాలపై శూన్యమని స్పష్టం చేశారు.

# ఇంతకు మించిన ఆధారాలు ఇంకేముంటాయి స్పీకర్ గారు: కవిత

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పార్టీ ఫిరాయింపుల కేసులో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని ఆమె వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ తరపున గెలిచిన ఎమ్మెల్యే, గాంధీ భవన్‌కు వెళ్లి కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పాల్గొంటే అది పార్టీ ఫిరాయించినట్టు కాదా? అని ఆమె సూటిగా ప్రశ్నించారు. ఇంతకంటే బలమైన ఆధారాలు ఇంకేం కావాలని కవిత స్పీకర్‌ను నిలదీశారు. ఇటీవలి మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ బీ–ఫారాలను సదరు ఎమ్మెల్యేనే పంపిణీ చేసిన విషయం అందరికీ తెలిసిందేనని, ఆ విషయం స్పీకర్ దృష్టికి రాలేదా? అని ఆమె అన్నారు. ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను కొట్టివేయడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. "రాజ్యాంగబద్ధమైన స్పీకర్ స్థానంలో ఉండి మీరు కాంగ్రెస్ పార్టీ నాయకుడిలా వ్యవహరిస్తున్నారని అనుకోవాలా అదే నిజమైతే భారత రాజ్యాంగాన్ని, చట్టసభల ఔన్నత్యాన్ని మీరు ఎలా కాపాడగలుగుతారు?" అంటూ కవిత స్పీకర్ తీరును తప్పుబట్టారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో స్పందించారు.

# ట్రంప్ నిర్ణయం ఎఫెక్ట్... బెంగళూరులో గూగుల్ భారీ క్యాంపస్!

హెచ్1బీ వీసాల జారీకి అమెరికా కొత్త నిబంధనలు

టెక్ కంపెనీలకు భారంగా విదేశీ ఉద్యోగుల నియామకం

లక్షల చదరపు అడుగుల్లో బెంగళూరులో క్యాంపస్ ఏర్పాటుకు గూగుల్ సిద్ధం

హైదరాబాద్, హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి

టెక్ దిగ్గజం గూగుల్ బెంగళూరులో భారీ క్యాంపస్‌ను ఏర్పాటు చేసేందుకు సిద్ధమైందని బ్లూమ్‌బర్గ్ కథనం పేర్కొంది. హెచ్1బీ వీసాల జారీకి అమెరికా కొత్త నిబంధనలు తీసుకువచ్చింది. దీంతో విదేశీ ఉద్యోగుల నియామకం టెక్ కంపెనీలకు భారంగా మారింది. దీనితో గూగుల్ కీలక చర్యలు చేపట్టింది. వీసాలు, ప్రభుత్వ అనుమతులతో సంబంధం లేకుండా, భారత్‌లో కార్యకలా పాలు మరింత విస్తరించేందుకు సిద్ధమైంది. బ్లూమ్‌బర్గ్ కథనం ప్రకారం, దేశంలోనే అతిపెద్ద టెక్ హబ్ అయిన బెంగళూరులోని వైట్ ఫీల్డ్‌లో గూగుల్ లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో కొత్త కార్యాలయాన్ని నిర్మించేందుకు సిద్ధమైంది. 20 వేల మంది ఉద్యోగుల కోసం ఈ క్యాంపస్‌ను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఇప్పటికే ఓ ఆఫీస్ టవర్‌ను గూగుల్ మాతృసంస్థ అల్ఫాబెట్ లీజుకు తీసుకుందని, మరో రెండు టవర్ల కోసం చర్చలు జరుపు తున్నట్లు తెలుస్తోంది. ఈ మూడు టవర్లు 24 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నట్లు తెలుస్తోంది. తొలి టవర్ లీజును అల్ఫాబెట్ కూడా ధృవీకరించింది. మొదటి టవర్ కొన్ని నెలల్లో కార్యకలాపాలు ప్రారంభిస్తుందని, మిగిలిన రెండు టవర్ల నిర్మాణం వచ్చే సంవత్సరం పూర్తవుతుందని పేర్కొంది. ప్రస్తుతం భారత్‌లో గూగుల్‌కు 14 వేల మంది ఉద్యోగులు ఉండగా, వైట్ ఫీల్డ్ క్యాంపస్ పూర్తిగా మొదలైతే అమెరికా వెలుపల గూగుల్ కార్యకలాపాలకు భారత్ కీలక కేంద్రంగా మారనుంది. కాగా, ట్రంప్ ప్రభుత్వం హెచ్1బీ వీసా ఫీజులను పెంచిన విషయం తెలిసిందే. ఒక్కో దరఖాస్తుకు 1,00,000 డాలర్ల వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. దీనితో అనేక టెక్ కంపెనీలు అమెరికా వెలుపల తమ కార్యకలాపాలు విస్తరించేందుకు సిద్ధమయ్యాయి. ముఖ్యంగా భారత్ లాంటి దేశాల్లో గూగుల్ వంటి సంస్థలు తమ కార్యకలాపాలు విస్తరించడానికి ట్రంప్ ప్రభుత్వం నిర్ణయం కారణమైంది.

# కెటిఆర్.. నా జోలికొస్తే రోడ్డుకీడుస్తా: బండి సంజయ్

సిరిసిల్ల:

రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కాంగ్రెస్ రాజకీయ వ్యభిచారి అంటూ మండిపడ్డారు. గాంధీ భవన్‌లో పార్టీ ఫిరాయింపుల సంసారం పెట్టారని.. అది కనిపించడం లేదా అని స్పీకర్‌ను సంజయ్ ప్రశ్నించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా



బిఆర్ఎస్, కాంగ్రెస్‌లపై విమర్శలు గుప్పించారు. ప్రచారంలో బండి సంజయ్ మాట్లాడుతూ.. గాంధీ భవన్‌కు ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎందుకు వెళ్తున్నారని.. జిల్లా కాంగ్రెస్ ఆఫీసు మీటింగుల్లో.. వాళ్లే బీఫాంలు పంచుతున్నారని అన్నారు. "స్పీకర్ గారు అయినా మీ కళ్లకు కనిపించడం లేదా? స్పీకర్ పదవికి మచ్చ తేవడం న్యాయమేనా? ప్రజలారా.. ఓట్ల కోసం వచ్చే ఫిరాయింపు ఎమ్మెల్యేలను నిలదీయండి. వాళ్లు ఏ పార్టీలో ఉన్నారు.. ఎందుకు ఓటు వేయాలో అని అడగండి" అని సంజయ్ పేర్కొన్నారు.

హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

# సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి అని కరపత్రం విడుదల

**4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి, రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు తేవటం వల్ల ఆటో కార్మికులు నష్టపోతున్నారు కనుక డ్రైవర్లకు నెలకు 4500/ రూ" ఇవ్వాలి.**



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 4

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం: ఫిబ్రవరి 12న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయ పబ్లిక్, ప్రైవేటు రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. సిఐటియు మండల కన్వీనర్ శ్రీనివాస్ అధ్యక్షతన కరపత్రం విడుదల చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్.. ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్.. జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్పోరేటు అనుకూల విధానాలను ఉపసంహరించుకునేలా కార్మిక వర్గం ప్రతిఘటనకు పూనుకోవాలి లేబర్ కోడ్స్ రద్దు అయి వరకు ఐక్యంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సమ్మెతో పాలకవర్గానికి సమాధానం చెప్పాలని కోరారు. జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి ఆటో, ట్రాలీ, టాటా ఏసీ, కారు ,బస్సు ,లారీ డ్రైవర్లు మెకానికులు, వీలు కేర్ ,వాహనాల సర్వీసింగ్ సెంటర్ పెట్రోల్ బంక్ కార్మికులు పెద్ద ఎత్తున ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఫ్రీ బస్సు వల్ల నష్టపోతున్న క్యాబ్, టాటా ఏసీ, ఆటో డ్రైవర్లకు నెలకు 4500/రూపాయలు చెల్లించాలని రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులు ఆటో నడిపిస్తూ ఫ్రీ బస్సు రావడంతో ప్యాసింజర్ ఎక్కకపోవడం కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నారు. అయినా ఆర్ టీ ఓ,ట్రాఫిక్ పోలీసులు వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. రాబోయే కాలంలో ఆటో కార్మికులను ఏకం చేసి యూనియన్ ఏర్పాటు చేస్తామని అన్నారు.

# 19.00 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం

**స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి.**



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 4 :-

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సిద్ధి వినాయక హిల్స్ కాలనీలో 19.00 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లును బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి. శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం కొరకు19.00 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని అట్టి రోడ్ల పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని, దశలవారీగా కాలనీలోని ప్రతి అభివృద్ధి, సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుబ్బారావు యాదవ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ గీతారాణి, ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, కోశాధికారి సుధాకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి ప్రసాద్, రామిరెడ్డి, సలహాదారులు కైలాస వతి, భాస్కర్, బ్రహ్మయ్య , కార్యవర్గ సభ్యులు సంపత్ కుమార్, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, భారతి పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గంగం ప్రేమ్ నాథ్, విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, తదితరులు ఉన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానం

**ముఖ్య అతిథులుగా మంచాల సీఐ మధు.**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు**

**కొంగర విష్ణువర్ధన్ రెడ్డి.**

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 4:-

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని క్రీడాకారులు వాటిని సమానంగా స్వీకరించాలని మంచాల సీఐ మధు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆరుట్ల గ్రామంలో శ్రీ వేణుగోపాల్ స్వామి జాతర సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ సోమవారం నాడు ముగియగా విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడాపోటీల నిర్వహణ వల్ల గ్రామీణ ప్రాంత క్రీడాకారుల నైపుణ్యత బైటికి వస్తుందని క్రీడల వల్ల మానసిక శారీరక ఉల్లాసంతో పాటు యువతలో స్నేహాభావం సోదర భావం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల గ్రామ పెద్దలు యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# కలెక్టర్ ఆదేశాలు ఉన్న లెక్క చేయని ప్రైవేట్ కంపెనీ






## ఇబ్రహీంపట్నం మండలంలో కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్...!

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 4:-

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండల పరిధి పెత్తుల్ల గ్రామ శివారులో ప్రైవేట్ కంపెనీలోని వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో చెత్తకుప్పలుగా ఏర్పాటు చేసి నిత్యం కాల్చుతూ ఉన్నారు. రాష్ట్రంలో బహిరంగంగా చెత్త కాల్చడం నిషేధం. గత సంవత్సరంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి పోస్టర్ కూడా విడుదల చేశారు. బహిరంగంగా చెత్త పడవేసిన జరిమానా విధించాలని చట్టం ఉన్నప్పటికీ ఇంకా అక్కడక్కడ గ్రామాల్లో మండలాల్లో చెత్త కాల్చుతూనే ఉన్నారు. గ్రామంలోని ప్రధాన రోడ్డు అయినా గ్రామ కార్యదర్శి పట్టనట్టు ఉన్నారని గ్రామస్తులు వాపోతున్నారు. చిత్త ప్లాస్టిక్ కాల్చడం వల్ల గాలిలోని నాణ్యత లోపిస్తుందని పలు పరిశోధన సంస్థలు వెల్లడించిన విషయం తెలిసిందే. సీత కాల్చడం వల్ల శ్వాస కోశ సంబంధిత సమస్యలు ఎదురవుతాయని, క్యాన్సర్ కు కారణం కూడా అవుతుందని బహిరంగంగా చెత్త కాల్చడం ప్రభుత్వం నిషేధించింది. ఇప్పటికైనా అధికారులు మేల్కొని సంబంధిత వ్యక్తులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# రాయపోల్ కబడ్డీ ప్రీమియర్ లీగ్ - 2026 సీజన్ 5

**ముఖ్య అతిథిగా పాల్గొనవలసిందిగా**

**ఇబ్రహీంపట్నం, ఏసిపి, రాజు కి ఆహ్వానం.**

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 4:-

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో ఈ నెల 9 నుండి 15 వరకు అభిమన్యు యూత్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యే రాయపోల్ కబడ్డీ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ – 5 నిర్వహిస్తున్నారు. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఏసిపి కేపీవీ రాజుని రాయపోల్ గ్రామ సర్పంచ్ అచ్చున మమత శ్రీశైలం, ఉపసర్పంచ్ గోదల శేఖర్ రెడ్డి అభిమన్యు యూత్




సభ్యులతో కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మొలుగు సంజీవ, రావుల ప్రవీణ్, డొంకనీ మణికంత, అభిమన్యు యూత్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, లింగం, పాశం శివ, దాసరి రవి, దాని, రాసుల లింగం తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి.**

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 4:-

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు



మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి. మాట్లాడుతూ.. కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అందని ఇల్లు లేదు అని అన్నారు. ప్రజల సమస్యలపై ఆదుకోవడంలో టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మన కోసం ముందుండి నడిపించి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఉన్నారు. రాబోయే రోజుల్లో మన ప్రభుత్వమే వస్తది కనుక కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రశాంత్ కుమార్ రెడ్డి కోరారు.






ఈ ఏరియాలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ చేయూటకు స్త్రీ పురుషులు మరియు రిటైర్మెంట్ ఎంప్లాయిస్ ఎల్ఐసి రియల్ ఎస్టేట్ ఫీల్డ్ వర్క్ చేయుటకు 25 ఏళ్ల పైబడిన బాగా కష్టపడే వ్యక్తులు ఫస్ట్ పెరటిగా తీసుకోబడును చదువు ఉన్న లేకున్నా పరవాలేదు మిగతా డీటెయిల్స్ కొరకు సంప్ర :
9391662739 .. 9392112739




ఈ గోల్డెన్ అవకాశాన్ని ఉపయోగించుకోండి అలాగే ఈ నెంబర్ ని సంప్రదించండి :
9391662839 ల
9392112739

హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

# కార్మిక హక్కులను కాపాడుకుందాం

---హెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆలేటి ఎల్లయ్య



హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) ఫిబ్రవరి

12న దేశవ్యాప్త సమ్మెకు కదిలి రండి జిహెచ్ఎంసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య అన్నారు ఈరోజు లింగోజిగూడ డివిజన్ లో జిహెచ్ఎంసి. కార్మికులతో జనరల్ బాడీ సమావేశం మీసేవ దగ్గర కమ్యూనిటీ హాల్లో సిహెచ్ జంగయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు చింతపల్లి కృష్ణయ్య లు మాట్లాడుతూ 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21న తెచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025 లో ఉపసమరించుకోవాలని, పేదలకు పనికి గ్యారెంటీ కల్పిస్తున్నఎంజిఎన్ఆర్ఇజిఎ చట్టాన్ని కొనసాగించాలని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ కార్మిక సంఘాలు ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు పై 2026 ఫిబ్రవరి 12న జరుగుతున్న ఒక్కరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో అన్ని రకాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ అమ్ములు అయితే కనీస వేతనాలు పెంచాలని అడిగే హక్కు పోతుంది. గతంలో పెట్టుకునే హక్కు ఉండేది. చట్టం అమలు అయితే కార్మికుల హక్కుల కోసం యూనియన్ పెట్టుకునే హక్కు కూడా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతుందని అన్నారు, కేంద్ర ప్రభుత్వం పేదలకు, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2025 స్థానంలో తీసుకొచ్చిన,వీబిజి రామ్, పథకాన్నిఎంజిఎన్ఆర్ఇజిఎకొనసాగించాలని, కార్మికులకు కనీస వేతన 26,000 ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్. కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ లను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయవని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో క్యాబినెట్లో తీర్మానం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జంగయ్య. పున్నమ్మ యాదమ్మ. జగదీష్, మల్లేష్ హరీష్ రాజు ప్రకాష్ వెంకటేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన సర్పంచ్ దేశపగా నరసింహ



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందుపల్లి గ్రామంలో.. గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాన్ని మంగళవారం పరిశీలించినట్టుగా తెలిపారు అనంతరం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు మంచి పోషక ఆహారం ఇవ్వాలని మరియు పిల్లలకు ఆహారం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గవర్నమెంట్ నుండి లభించే సదుపాయాలను వినియోగించుకోవాలని ఏవైనా సమస్యలు ఉంటే మాకు వెంటనే తెలియజేయాలని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ షేక్ ఎజాస్, వార్డు సభ్యులు కల్వకోల్ మహేందర్, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ పీ నిరంజన్, మరియు అంగన్వాడీ టీచర్ కే కవిత పాల్గొన్నారు.

# ఎస్టి హాస్టల్లో దోమల బెడద సమస్య పరిష్కరించిన సిరిగిరిపురం సర్పంచ్ కృష్ణవేణి శీను





హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ కృష్ణవేణి శీను మాట్లాడుతూ... గత కొంతకాలంగా ఎస్సీ హాస్టల్లో వేస్ట్ వాటర్ నిలిచిపోయి దానివల్ల పిల్లలు దోమల బెడద ఎక్కువ కావడంతో అక్కడ ఉన్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి తెలియజేయడంతో వెంటనే స్పందించి అసంపూరితంగా ఉన్న ఇంకుడు గుంతలకి తగిన మెటీరియల్ సమకూర్చి పూర్తి చేయడం జరిగిందని అందులో భాగంగా మహేశ్వరం ఎంపీ ఓ రవీందర్ రెడ్డి తో కలిసి ఎస్సి హాస్టల్ సందర్శించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలియజేయడం జరిగింది.

# మహేశ్వరం శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాకి ఈశ్వర్ ముదిరాజ్



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్ 47వ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడు గదగుటి హరికృష్ణ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండలం చైర్మన్ మొహమ్మద్ ఇర్షాద్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ యూత్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడి కూడా రాకేష్ ముదిరాజ్. మహేశ్వరం వ్యాపార సముదాయాల సంఘం అధ్యక్షులు ఒగ్గు శ్రీశైలం. మహేశ్వరం హెల్త్ యూనియన్ అధ్యక్షులు డాక్టర్ పాండురంగయ్య. శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ కనిగట్ల శ్రీశైలం. మహేశ్వరం వ్యాపార సముదాయ సంఘం ఉపకోశాధికారి కడమోని బాలయ్య. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతయ్య యాదవ్. గట్టుపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యం, ఆహార కల్తీ పదార్థాలతో జాగ్రత్త..ధైర్యంతోనే క్యాన్సర్ జయించవచ్చు: కేఎల్ఆర్

జన్యుపర మహమ్మారిని ముందే గుర్తించాలి

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కేఎల్ఆర్ మాట్లాడుతూ...జీవనశైలిలో మార్పులు, ఆహార అలవాట్లు, ఇన్ఫెక్షన్లు, జన్యుపరమైన వ్యాధులతో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ కెమిస్ట్రీ అధ్యాపకులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడారు.భవిష్యత్ లో చిన్న,పెద్ద తేడా లేకుండా అత్యంత ప్రమాదకరంగా క్యాన్సర్ మహమ్మారి విజృంభిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.క్యాన్సర్ లక్షణాలను ముందస్తుగా గుర్తిస్తే... ట్రిట్ మెంట్ ద్వారా నయం చేయవచ్చున్నారు.క్యాన్సర్ బారిన పడ్డ ఎంతో మంది ప్రముఖులు సైతం ధైర్యంతో ఎదుర్కొని... ఇతర రోగులకు ఆదర్శంగా నిలిచారని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ ( డబ్ల్యూహెచ్ఓ ) నివేదిక ప్రకారం పర్యావరణ కాలుష్యం, ఆహార, జీవన శైలిలో మార్పుల వల్ల 37శాతం క్యాన్సర్ సంభవిస్తుందని కిచ్చెన్న తెలిపారు.5 క్యాన్సర్లు అత్యంత ప్రమాదకరంగా మారాయని... క్రమం తప్పకుండా పరీక్షలు, వ్యాయమం చేయాలని కేఎల్ఆర్ సూచించారు. పొగాకు ఉత్పత్తులు, మద్యపానం, ఆహార కల్తీకి దూరంగా ఉండాలి.

# నందు పల్లి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు దేశపాగ నరసింహ



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామంలో.. గ్రామ సర్పంచ్ దేశపగా నరసింహ మాట్లాడుతూ... ఎల్బీనగర్ కామినేని హాస్పటల్ యజమాన్యంతో మాట్లాడి.. గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్టుగా తెలిపారు చిన్నపిల్లలకు పెద్దలకు ప్రతి ఒక్కరికి కామినేని హాస్పటల్ యజమాన్యం ఉచితంగా గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు, షుగర్, బిపి, లాంటి చికిత్సలకు కామినేని హాస్పిటల్ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది . నందు పల్లి గ్రామానికి విచ్చేసి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన కామినేని హాస్పటల్ యజమాన్యానికి గ్రామ సర్పంచ్ ధన్యవాదాలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోపాటు ఉప సర్పంచ్ షేక్ ఎజాస్ మరియు వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి జానయ్య తో పాటు గ్రామ పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# అలంకరణ బంగారానికి ఆకాశాన్నంటిన ధరలు...

అన్నదాత పంటలకు మాత్రం సకాలంలో మద్దతు లేదు

ఈ పద్మారావు కాపు

జీవిత బీమా ఆరోగ్య బీమా సలహాదారుడు

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి



అలంకరణ వస్తువుగా భావించే బంగారంపై పెట్టుబడులు రోజు రోజుకు పెరుగుతూ ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కానీ ఈ ప్రపంచానికి ఆకలి తీర్చే అన్నదాత పండించిన పంటలకు మాత్రం సరైన మద్దతు ధర సకాలంలో అందడం లేదు. రైతు రక్తం, చెమటలతో పండించిన పంటకు న్యాయమైన ధర లభించకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వాలు ప్రకటించే పథకాలు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం వల్ల వ్యవసాయం లాభసాటిగా మారడం లేదు. రైతుకు గిట్టుబాటు ధరలు కల్పించి, వ్యవసాయాన్ని రక్షిస్తేనే దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. ఈ.పద్మారావు కాపు.జీవిత బీమా ఒ ఆరోగ్య బీమా సలహాదారుడు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గిరిజనలకు నిరాశ కలిగించింది

---గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్

హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) చిలకలూరిపేట నియోజకవర్గం




కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి బడ్జెట్లో గిరిజన ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించిందని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ అన్నారు.నర్సరావు పేట సీపీఐ కార్యాలయంలో బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూదేశ జనాభాలో 8.8 శాతం ఉన్న గిరిజనులకు కేవలం 02 శాతం నిధులు రూ.53.47 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్లో జనాభా ప్రాతిపదికన గిరిజనులకు రూ.4,70,563 5 2కోట్ల రుణం కేటాయించాలి..కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో మొత్తం రూ.53.47 లక్షల కోట్ల బడ్జెట్లో రాజ్యాంగం ప్రకారం రిజర్వుడు కులాలకు వారి జనాభా నిష్పత్తి మేరకు వాటాను కేటాయించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, ఆ దిశగా ఆలోచన చేసి కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు.ప్రస్తుతం దేశంలో గిరిజనుల జనాభా సుమారు 8.8 శాతంగా ఉండగా వారి వాటా ప్రకారం కనీసం రూ.4,70,563 కోట్ల వరకు కేంద్ర బడ్జెట్లో నిధులను కేటాయించాల్సి ఉంది.అయితే 2024--25 బడ్జెట్లో కేవలం రూ.14,925 కోట్లు, 2025--26 సంవత్సరంలో రు.4101 కోట్లు తగ్గించి రూ.10,824 కోట్లతో సరి పెట్టారు.ఈ విధంగా అయితే గిరిజన ప్రజలకు న్యాయం జరగదు అన్నారు. దీనిపై కూటమిలో ఉన్నటువంటి గిరిజన నేతలు మాట్లాడకపోవడం దురదృష్టకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ బి.రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగానికి కేంద్ర బడ్జెట్ అందని ద్రాక్షల ఉంది

విద్యను కార్పొరేటీకరణ చేసేందుకు కుట్రలు

ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్

హైద్రాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) వరంగల్ జిల్లా




కేంద్ర ప్రభుత్వం విద్యను పూర్తిగా పక్కకు పెట్టిందని ఏ ఐ ఎఫ్ డి ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్ అన్నారు ఈరోజు చెన్నారావుపేట మండల కేంద్రంలో ఏ ఐ ఎఫ్ డీ ఎస్ (అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య) ఆధ్వర్యంలో పాల్గొని రమేష్ మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన 2026 - 27 కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి నిరాశ మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు కేవలం 1,39,289 కోట్లు కేంద్ర బడ్జెట్లో 2.6 శాతం మాత్రమే కేటాయించడం సిగ్గుచేటు అని అన్నారు జిడిపిలో ఆరు శాతం ఖర్చు చేయాలనే లక్ష్యానికి చాలా దూరంగా ఈ బడ్జెట్ ఉందని అన్నారు గ్రామీణ ప్రాంతాలు పేద కుటుంబాల పిల్లలకు విద్య అందుబాటులో లేకుండా కార్పొరేటీకరణ చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ బడ్జెట్ ఉందని అన్నారు ఈ విధంగా విద్య పేద, మధ్యతరగతి వర్గాల వారికి విద్య అందరిని ద్రాక్షగా మిగులుతుందని అన్నారు ఒకవైపు పాఠశాలల మూసివేత, ఉపాధ్యాయుల కొరత సౌకర్యాలు లేమీ ఉండగా వాటిని తీర్చే ఉద్దేశం బీజేపీ ప్రభుత్వానికి లేదని అన్నారు ప్రభుత్వయూనివర్సిటీల పరిస్థితి దారుణంగా ఉన్నాయని కనీస సౌకర్యాలు కరువయ్యా అని అన్నారు నిరుద్యోగ వ్యవస్థ దేశంలో పెరిగిపోయిందని అన్నారు నూతన జాతీయ విద్యా విధానం - 2020 (ఎన్.ఈ.పి) అమలు చేస్తామని చెప్పే కేంద్ర ప్రభుత్వం దానికి అవసరమైన ఆర్థిక వనరులు కేటాయించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు ఈ బడ్జెట్ అంతా కూడా విద్యను కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ చేయడంలో భాగంగానే కుట్రలు పన్నుతున్నారని వారు అన్నారు కాబట్టి తక్షణమే విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని అన్నారు లేనియెడల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

# అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు

హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) నందివనపర్తి

గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులతో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ శిబిరానికి లైఫ్ స్టార్ హాస్పిటల్ (మాల్ ) ఎండి శ్రీ పి. వినోద్ వారి నేతృత్వంలోని వైద్య బృందం హాజరై గ్రామస్థులకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సూచనలు మరియు మందులను ఉచితంగా అందజేశారు. గ్రామంలోని పేద, మధ్యతరగతి ప్రజలు, వృద్ధులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని సేవలు పొందారు.ఈ కార్యక్రమానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించడంతో పాటు అంబేద్కర్ యూత్ చేపట్టిన సేవా కార్యక్రమాన్ని ప్రజలు హర్షాతిరేకాలతో అభినందించారు.డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవే లక్ష్యంగా అంబేద్కర్ యూత్ ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిరంతరంగా కొనసాగిస్తామని నిర్వాహకులు ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో వి.హెచ్.పి.ఎస్రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కాళ్ళ జంగయ్య అంబేద్కర్ యూత్ యూత్ అధ్యక్షులు శ్రీ




కొంగరి యాదగిరి యూత్ ప్రధాన కార్యదర్శి శ్రీ యంజాల అంజయ్య పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే గ్రామ పాలకవర్గం తరఫున ఉప సర్పంచ్ శ్రీ జెనిగే శ్రీశైలం, వార్డు మెంబర్లు, అలాగే అంబేద్కర్ యూత్ సీనియర్లు, సలహాదారులు విశేషంగా తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

హైదరాబాద్ ఎస్టేట్

**సంపాదకీయం...**

# చైనా ఉన్నతిని గుర్తిస్తున్న ప్రపంచం



చైనా, యావత్ ప్రపంచ దేశాలూ అసాధారణమైన పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో సి.పి.ఐ(యం) ప్రతినిధి బృందం చైనాలో పర్యటించింది. ఆరుగురు ప్రతినిధులతో కూడిన మా బృందం సెప్టెంబరు 23 నుండి 30 వరకు ఆ దేశ రాజధాని బీజింగ్‌తో పాటు హుబెయీ, ఝెజియాంగ్ ప్రావిన్స్‌లను సందర్శించింది. నేను 40 ఏళ్ళ క్రితం, 1985లో తొలిసారిగా చైనాలో జరిగిన అంతర్జాతీయ యువజన సదస్సుకు హాజరయ్యాను. ఈ శతాబ్దపు తొలి దశాబ్దంలో మరలా చైనాలో అడుగు పెట్టిన నేను ఆ దేశంలో చోటు చేసుకున్న మార్పులు చూసి ఆశ్చర్యపోయాను. బీజింగ్‌లోని తియాన్మెన్ స్క్వేర్‌లో 'నేషనల్ సెంటర్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్' (జాతీయ కళా ప్రదర్శనా వేదిక) పేరిట భూగర్భంలో నిర్మించిన సాంస్కృతిక రంగస్థల సమాహార వేదిక ఆసియాలోనే అతి భారీ కట్టడంగా పేరొందింది. స్థానికంగా ఈ కాంప్లెక్స్‌ను 'జెయింట్ ఎగ్'గా పిలుచుకుంటారు. అద్భుతమైన శిల్ప కళా నైపుణ్యంతో నిర్మించిన ఈ కాంప్లెక్స్‌లో ఒకేసారి నాలుగైదు భారీ ఇవెంట్లు నిర్వహించుకోవచ్చు. మౌళిక సౌకర్యాల అభివృద్ధిలోని సృజనాత్మకత, సాంస్కృతిక వైభవాలకు ఇది అద్దం పడుతుంది. గతంలో పర్యటించి నప్పుడు ఇక్కడ చుట్టు పక్కల పరికిస్తూ ఉండిపోయాను. ఈసారి మాత్రం వయొలిన్, గిటార్‌ల వీనుల విందైన కచేరీని అస్వాదించాం. 2021 నాటికి చైనా కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వందేళ్ళు అయ్యింది. ఈ శత వార్షిక సంబరాల్లో భాగంగా చైనా కమ్యూనిస్టు పార్టీ అమలు చేసిన భారీ ప్రజా సంక్షేమ కార్యక్రమాన్ని యావత్ ప్రపంచం ఆసక్తిగా గమనిస్తున్నది. ప్రపంచబ్యాంకు నిర్వచనం ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 80 కోట్ల ప్రజానీకాన్ని చైనా పైకి తీసుకు వచ్చింది. ఈ స్ఫూర్తితోనే కేరళలో సి.పి.ఐ(యం) నాయకత్వాన ఉన్న వామపక్ష ప్రజాతంత్ర ప్రభుత్వం కూడా దుర్భర దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలను పైకి తీసుకురావడానికి వివిధ అభ్యుదయ కార్యక్రమాలను అమలు చేసిన తీరును గుర్తు చేసుకోవడం సందర్భోచితమని భావిస్తున్నాను. ఈ ఏడాది నవంబర్ నాటికి మన దేశంలో దుర్భర పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా కేరళ నిలుస్తుంది. చైనా కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాల సందర్భంగా ఈ ఏడాది జులై 15న బీజింగ్‌లో ఒక మ్యూజియమ్ ఏర్పాటు చేశారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఒక దేశ చరిత్రను, పార్టీ చరిత్రను సునిశితంగా ఎలా ప్రదర్శించవచ్చనే దానికి మ్యూజియమ్‌ను ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. చైనా కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిన కాలం నుండి ఆధునిక కాలం వరకూ వందేళ్ళ సుదీర్ఘ ప్రయాణంలో సాధించిన విజయాలను కళ్ళకు కట్టినట్లు డిజిటల్ రూపంలో ప్రదర్శించారు. చైనాను సామ్రాజ్యావాద, వలస పాలన నుండి విముక్తి చేసేందుకు సాగించిన పోరాటాన్ని, వివిధ దశలలో అనుసరించిన వ్యూహాలను, ఎత్తుగడలను ఆది నుండి తుది వరకు సచిత్ర రూపంలో ప్రదర్శించారు. మావో జెడాంగ్ నాయకత్వం కుమింటాంగ్‌తో పొత్తు, 1927 తర్వాతి కాలం నాటి చీలిక, పోరాటాలు, లాంగ్ మార్చ్, ఆశేష త్యాగాలు, సమరశీల పోరాటాల ద్వారా సాధించిన విప్లవ విజయం, డెంగ్ జియావో పింగ్ నాయకత్వాన చేపట్టిన ఆధునీకరణ చర్యలు, జియాంగ్ జెమిన్, హుజింటావో నాయకత్వాన కొనసాగిన ఆధునీకరణ పర్వం, 2012 నుండి సీ జిన్‌పింగ్ నాయకత్వాన పార్టీ, దేశం పురోగమిస్తున్న వర్తమాన దశను ఇందులో పొందుపరిచారు. ఈ మ్యూజియంలో 4,548 వస్తువులను ప్రదర్శనకు ఉంచారు. కార్ల్‌మార్క్స్ బ్రసెల్స్ నోట్‌బుక్, చైనా రిపబ్లిక్‌ను ప్రకటించిన రోజున మావో ధరించిన కోటు, టోపీ, మావో చేతి రాత ప్రతులు, కమ్యూనిస్టు ప్రణాళికను చెన్ వాంగ్టూ చైనా భాషలోకి అనువదించిన ప్రతి, లాంగ్ మార్చ్ సందర్భంగా ధరించిన బెల్ట్‌లు, చైనా సైన్యం అమెరికా 31వ పదాతి దళాన్ని ఓడించి కైవసం చేసుకున్న అమెరికన్ జాతీయ జెండా వంటివి చూశాం. మా పర్యటన సందర్భంగా అనేక ద్వైపాక్షిక చర్యలు చోటు చేసుకున్నాయి. అన్నింటిలోకి చైనా కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు 'లీ షులేరు' నాయకత్వాన ఉన్న ప్రతినిధి బృందంతో సాగిన చర్యలు ప్రముఖమైనవి. చైనా కమ్యూనిస్టు పార్టీ సి.పి.ఐ.(యం), ఇరు పార్టీల మధ్య ఉన్న దీర్ఘకాలిక ధృఢ సంబంధాలను కొనసాగించాలన్న అభిప్రాయం ఈ చర్చల్లో వచ్చింది. ట్రంప్ అధ్యక్షతన అమెరికా ప్రపంచ దేశాల మీద, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దక్షిణాది దేశాల మీద తన ఆధిపత్యాన్ని రుద్దడానికి సాగిస్తున్న ప్రయత్నాలను ఇరు పార్టీలూ గమనంలో ఉంచుకుని, ఈ ప్రయత్నాలను నిలవరించడానికి భుజం భుజం కలిపి నిలబడాలన్న ఏకాభిప్రాయానికి వచ్చాయి. ఈ సందర్భంగా తియాంజిన్‌లో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్స్ సదస్సుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ హాజరైన విషయాన్ని గమనంలోకి తీసుకున్నది. భారత్ %-% చైనా దేశాల మధ్య రాయబార సంబంధాలు నెలకొని 75 ఏళ్లు కావొస్తున్న సందర్భం ఇది. షాంఘై కోఆపరేషన్ వేదికతో పాటు బ్రిక్స్ కూటమిలో కూడా రెండు దేశాలూ వాటి వంతు పాత్ర పోషిస్తున్నాయి. రాబోయే కాలంలో భారత్, చైనాలు వంతుల వారీగా బ్రిక్స్ అధ్యక్ష స్థానాన్ని నిర్వహించనున్నాయి. భారత్ %-% చైనాలు చర్చల ద్వారా రెండు దేశాల మధ్య నెలకొన్న సమస్యలు పరిష్కరించుకోవాలని చైనా కమ్యూనిస్టు పార్టీ సిపిఐ(ఎం) ప్రతినిధి బృందాలు అభిప్రాయపడ్డాయి. రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడడం ఇరు దేశాలకూ లాభదాయకం కావడంతో పాటు ప్రపంచ శాంతికి, ఆర్థిక ప్రగతికి తోడ్పడుతుంది

**ఎడిటర్ : బట్టు లక్ష్మినారాయణ**

# మరోసారి ఉద్యోగులపై వేటు వేయనున్న అమెజాన్

**వాషింగ్టన్ :**

ప్రముఖ ఇ - కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్‌ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్‌ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం




పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్చ్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వందరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

# రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్‌ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

# ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ
ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్
సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు
శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ:
ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన
మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి
నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల
వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి
కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె
ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో
అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన
గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ
ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్
సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు
శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం

**న్యూఢిల్లీ:**

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వ్యూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'డ్యూడ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ-పేపర్ చందా ఈ-పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా రెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గుదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.



హైదరాబాద్ ఎస్టేట్

**బిజినెస్..**

# ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు భేష్..

**ఎంఎస్‌ఎంఇలకు మద్దతును పెంచాయి**

**రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు**

**ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస**


**న్యూఢిల్లీ :**

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల కంటే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్‌ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ”ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్‌ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి.” అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్‌ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి.” అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఒ స్వరూప్ కుమార్ సాహా పేర్కొన్నారు.



# హైద్రాబాద్ ఎస్టేట్




**శ్రీ సాయి సుమన్ డెవలపర్స్ ,సీనియర్ డైరెక్టర్ ఉపేందర్ సార్ .9391662739..... .9392112739**

Printed, Published & Owned by BATTU LAXMI NARAYANA ; Printed at BATTU PRINTERS, PLOT NO 30 .ROAD NO 2. MADHRA NAGAR. MANSURABAD .LBNAGAR R R DIST. TELANGANA, Published from BATTU.PUBLICATIONS, H.NO PLOT NO 30 .ROAD NO 2. MADHRA NAGAR. MANSURABAD .LBNAGAR, R R DIST. Editor: BATTU LAXMI NARAYANA, CELL:9951693876